RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 126 | శనివారం 12 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

## పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..

న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు

ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి

భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం



నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు

కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ

సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం

నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్‌రావు చెప్పారు.ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.



కశ్మీరీలను జైలుకు

## పంపాలను కుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

2



ఉగ్రవాదంపై నిరంతరం

## పోరాడుతున్నాం : ప్రధాని మోదీ

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు.



2

ఇందిరమ్మ రాజ్యం..

## భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

## రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి



2

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్



2

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు.



ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత..

## ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

2 లో..

# పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..

న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు

ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ సదస్సు జరగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. బ్రిక్స్ సదస్సుకు ముందు ఆయన ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, అణు విద్యుత్, సాంకేతికత వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కూడా మోదీ సమావేశం కానున్నారు. ఇరాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ పరిస్థితులు, వాణిజ్యం, కనెక్టివిటీ వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉంది.. ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం భారత్‌కు రానున్నారు . ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశం గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా ప్రకటన చేసింది. వాస్తవాధీన రేఖ పరిస్థితి, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇరు దేశాల సంబంధాల మెరుగుదల వంటి అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం

నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు

కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ

సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం

నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్‌రావు చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ప్రయోజనాలను నేరుగా అందిస్తున్నామని ఆయన వివరించారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విస్తరణతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో కీలక స్థానాన్ని సాధించిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని రాంచందర్‌రావు తెలిపారు. ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. అభియాన్‌లో భాగంగా మేరే సప్నో కా భారత్, సేవా కీ కహానీ, సేవా జ్యోతి కలశ్ యాత్ర, సుశాసన్ సేవా సంవాద్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సేవ, సుశాసనం, ప్రజా సంక్షేమం అనే స్ఫూర్తితో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యమని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# కశ్మీరీలను జైలుకు పంపాలనుకుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

ఇంటర్నెట్ డెస్క్:

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. కాగా, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలను గౌరవిస్తూ పాటలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తమ కూటమి భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు సూచించారు. అయితే కాంగ్రెస్ సూచనను పక్కన పెట్టి ఫిల్మ్ ఫెస్టివల్‌లో వందేమాత్రం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనిపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. 'అధికారిక కార్యక్రమాల్లో పూర్తి 'వందేమాతరం'ను ఆలపించడం తప్పనిసరి.. ఈ అంశంపై కాంగ్రెస్‌కు అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో చట్టం ఏర్పడకుండా అడ్డుకోవాల్సింది. మా పార్టీ పూర్తి 'వందేమాతరం'ను ఎప్పుడూ అధికారికంగా స్వీకరించలేదు. భవిష్యత్తులోనూ స్వీకరించబోదు. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం, నిబంధనలను మాత్రం పాటిస్తాం. జాతీయ గేయాన్ని ఆలపించే సమయంలో గౌరవ సూచకంగా నిలబడకపోతే చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. జాతీయ గేయాన్ని అగౌరవపరిచి మేమందరం జైలుకెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటోందా' అని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

# ఉగ్రవాదంపై నిరంతరం పోరాడుతున్నాం: ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్:

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ మాత్రం చెదరని పట్టుదలతో ఈ పోరులో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ పీడ వదిలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు. 2014 నాటి 9/11 స్మారకం సందర్శనకు సంబంధించి ఫొటోలను కూడా ప్రధాని ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 2001




సెప్టెంబర్ 11న అల్ ఖైదా ఉగ్రవాదులు అమెరికాపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. రెండు విమానాలతో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను కూల్చేశారు. పెంటగాన్‌పై కూడా ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడుల్లో 2,977 మంది మరణించారు. ఈ దారుణం జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో అమెరికా వ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి.

# ఇందిరమ్మ రాజ్యం.. భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

హైదరాబాద్,

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గాంధీల పాలనలో గజానికో గజదొంగ తయారయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి భూ దోపిడీకి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో16 లక్షల ఎకరాలు మాత్రమే 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో కోటి16 లక్షల ఎకరాలకు చేరుకున్నాయని కేటీఆర్ వెల్లడించారు. భూముల వివాదంతోనే మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్ ఫ్యూచర్ సిటీతో భూదందాకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. కొంగర్ కలాన్‌లోని 100 ఎకరాలపై కూడా సీఎం కన్నుపడిందని ఆయన దుయ్యబట్టారు. ఇవి చాలదన్నట్లు మూసీ సుందరీకరణ పేరు చెప్పి వేలకోట్ల స్కామ్‌కు సీఎం తెరలేపుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు



వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్

హైదరాబాద్,

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని కంపెనీలకు ఇచ్చిన భూములను రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారనే అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని సూచించారు. కంపెనీలకు భూములు కేటాయించే సమయంలో స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు. కేటాయించిన భూములను కంపెనీలు తమ ప్రధాన వ్యాపార కార్యకలాపాలకే వినియోగించేలా పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. మరోవైపు టెక్ మహీంద్రా వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నప్పటికీ.. నగరంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దానం నాగేందర్ అన్నారు. ఇలాంటి కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చి కేవలం కాఫీ తాగి వెళ్లిపోయే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, వాటికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. కంపెనీలను ప్రోత్సహించినప్పుడే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ అంశాలపై ఐటీ శాఖ మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని దానం నాగేందర్ కోరారు.

# ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత.. ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

ఇంటర్నెట్ డెస్క్:

ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాబోతున్నారు. రేపు, ఎల్లుండి (ఆదివారం, సోమవారం) జరగబోయే బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొనబోతున్నారు. 2019లో భారత్-చైనా సరిహద్దుల్లో చోటుచేసుకున్న గల్వాన్ ఘర్షణల అనంతరం చైనా అధినేత భారత్‌కు రావడమిదే తొలిసారి. బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరు దేశాలకు సంబంధించిన ప్రత్యేక చర్చలో ప్రధాని మోదీ, జిన్‌పింగ్ పాల్గొననున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య మైత్రి బలపడనుందని, వాణిజ్య సంబంధాలు మళ్లీ మెరుగవుతాయని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మోదీ, జిన్‌పింగ్ చర్చ పలు కీలక అంశాలపై జరగనుంది. ముఖ్యంగా భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో ఘర్షణలకు ముగింపు చెప్పాలని మోదీ సూచించే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. శాంతియుత వాతావరణం ఏర్పాటు దిశగా చర్చ సాగుతుందని విశ్లేషిస్తున్నారు. నిరుడు రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులోనే మోదీ, జిన్‌పింగ్‌ల మధ్య సరిహద్దు వివాదం విషయంలో ఓ కీలక ఒప్పందం జరిగింది. అందులో భాగంగా అక్కడి సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

## వాణిజ్యంపైనే ప్రత్యేక దృష్టి

కాగా.. భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించింది. రెండు దేశాల మధ్య జరిగే వాణిజ్యంలో అసమానతలు ఉన్నాయని భారత్ భావిస్తోంది. చైనా నుంచి భారీగా దిగుమతులు చేసుకుంటున్న భారత్.. ఎగుమతుల విషయంలో మాత్రం వెనుకబడింది. దీంతో ఈ వాణిజ్య అసమానతలను మోదీ చర్చలో ప్రస్తావించే అవకాశాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చివర్లో ఇరు దేశాల మధ్య రికార్డు స్థాయిలో 151 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. అదే సమయంలో భారత్‌లో వాణిజ్య లోటు(వాణిజ్యంలో ఎగుమతుల కన్నా దిగుమతుల సంఖ్య ఎక్కువగా ఉండడం) కూడా రికార్డు స్థాయిలోనే నమోదైంది. గణాంకాల ప్రకారం ఇది 112 బిలియన్ డాలర్ల వరకు ఉంది. అందుకే వాణిజ్య లోటుపై ప్రధాన చర్చ నడుస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## మారుతున్న పరిస్థితులు

ఇటీవలి కాలంలో భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఏడాది క్రితమే ఇరు దేశాలకు విమాన సర్వీసులు కూడా ప్రారంభమయ్యాయి. అలాగే చైనా వ్యాపారుల కోసం వీసా ప్రక్రియను భారత్ సులభతరం చేసింది. సుమారు ఆరేళ్ల తరువాత రెండు దేశాల మధ్య సరిహద్దు ట్రేడింగ్ కూడా ప్రారంభమైంది. ఇలా కొంత కాలంగా పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. దీనికి ఇరు దేశాలూ పరస్పరం సహకరించుకుంటున్నాయి.

# తెలంగాణ రైజింగ్-2047' విజన్ ప్లాన్‌లో వరంగల్ జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించాలి: కడియం శ్రీహరి



వరంగల్,అన్వేషనేత్రం :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూల వనరులు ఉన్నందున, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని శాసనసభ ప్యానెల్ స్పీకర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్యానెల్ స్పీకర్ స్థానంలో ఆసీనులై సభను విజయవంతంగా నిర్వహిస్తున్న కడియం శ్రీహరి, ప్రశ్నోత్తరాల సమయంలో ఉమ్మడి వరంగల్ ప్రాంత సమగ్ర పారిశ్రామిక పురోగతిపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్ – 2047' విజన్ డాక్యుమెంట్‌లో వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక స్థానం మరియు అత్యున్నత ప్రాధాన్యత కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారి 163 (చీఎ–163)ని ప్రభుత్వం ఇప్పటికే పారిశ్రామిక కారిడార్‌గా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వరంగల్‌కు ఆనుకుని గోదావరి నది ప్రవహిస్తుండటంతో పరిశ్రమలకు సరిపడా నీటి లభ్యతతో పాటు, సమృద్ధిగా విద్యుత్ ఉత్పత్తి వనరులు, విస్తారమైన బొగ్గు గనులు, ఐరన్ ఓర్ లభ్యత ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా ప్రతిష్టాత్మక మెగా టెక్స్‌టైల్ పార్క్ వరంగల్‌లో కొలువై ఉందని, త్వరలోనే వరంగల్ విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) కూడా అందుబాటులోకి రానుండటంతో గ్లోబల్ కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వరంగల్ జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని కడియం శ్రీహరి సభ దృష్టికి తీసుకెళ్లారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాలి

## రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలి.

వ్యవసాయ రంగం మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అసెంబ్లీలో మాట్లాడిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి జీఎంఆర్ గారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ..లిరాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి నాణ్యమైన వ్యవసాయ విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ఆధునిక ప్రయోగశాలలు ల్యాబ్స్ అధ్యాపకుల కొరత వంటి సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో అత్యధిక కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరుగా ఉందని, అయినప్పటికీ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వల్ల ఆశించిన దిగుబడి, ఆదాయం లభించడం లేదని పేర్కొన్నారు. ఇందుకు సరైన మౌలిక సదుపాయాలు, శాస్త్రవేత్తల మార్గదర్శకత్వం, క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు మరింత అవసరమన్నారు.వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ అనేక చోట్ల సరైన మౌలిక వసతులు, అధ్యాపకులు లేక విద్యా ప్రమాణాలు ప్రభావితమవుతున్నాయని తెలిపారు, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను గుర్తించి రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని సంబంధిత మంత్రి గారిని కోరారు.వ్యవసాయం పూర్తిగా క్షేత్రస్థాయి అనుభవం, పరిశోధనలపై ఆధారపడి ఉంటుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా ఫీల్డ్ విజిట్లను పెంచాలని సూచించారు.




వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా పంటల సాగు, మట్టి పరీక్షలు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, డ్రిప్ ఇరిగేషన్, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించాలని కోరారు.

అదేవిధంగా ఆధునిక వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చర్ ప్రాసెసింగ్, స్మార్ట్ ఫార్మింగ్, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి నూతన అంశాలను కోర్సుల్లో చేర్చాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.అదేవిధంగా ఇటీవల దేవరకద్ర నియోజకవర్గం లోని భూత్పూర్ మండలం షేర్‌పల్లి గ్రామంలో కూరగాయల సాగుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. షేర్‌పల్లి గ్రామంలో సుమారు 250 ఎకరాల్లో ఆధునిక పద్ధతుల్లో కూరగాయల సాగు జరుగుతోందని, ఈ విధానాలను ఇతర గ్రామాల రైతులకు కూడా పరిచయం చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గ సర్పంచ్ లను, రైతులను అందరిని ఆహ్వానించి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి తాము వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు.కూరగాయల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జీడిమెట్లలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నాణ్యమైన కూరగాయల నారును అందిస్తున్నప్పటికీ, దాని గురించి రైతుల్లో తగినంత అవగాహన లేకపోవడం వల్ల ప్రయోజనాలు పూర్తిగా అందడం లేదని తెలిపారు.రైతులకు ప్రభుత్వం, శాస్త్రవేత్తలు అందిస్తున్న సాంకేతిక సహకారం క్షేత్రస్థాయికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని దేవరకద్రలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందని, నియోజకవర్గంలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులతో పాటు రైతులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు నాణ్యమైన వ్యవసాయ విద్య కీలకమని, అందుకు అనుగుణంగా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కోరారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం.

# ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ప్రియాంక



కాంగ్రెస్ పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఈ మార్పులు జరుగుతున్నట్లు సమాచారం. ఏఐసీసీలో కార్యదర్శులను నియమించేందుకు రాహుల్ పలువురు నేతలను ఇంటర్వ్యూ చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి, దానికి ప్రియాంక గాంధీ వాద్రాను చైర్మన్‌గా నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రజా రవాణాకు కొత్త దిశ

గత ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్లక్ష్యం చేసి, ప్రజా రవాణా వ్యవస్థను నిర్వీర్యం చేశారు.
మహాలక్ష్మి పథకంతో పెరిగిన ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ఆర్టీసీని బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నాం.

2,200 ఎలక్ట్రిక్ బస్సులు
100 మెట్రో మినీ బస్సులు
50 పల్లెవెలుగు బస్సులు
50 ఎంఎంటీఎస్ మెట్రో అనుసంధాన బస్సులు
ఆధునిక బస్ టెర్మినల్స్ అభివృద్ధి
ప్రయాణికుల భద్రత కోసం సీసీ కెమెరాలు

ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసి, తెలంగాణను మెరుగైన రవాణా వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాము






కవ్వంపల్లి సత్యనారాయణ అన్న గారి ఆదేశాల మేరకు మొన్న గాంధీ భవన్ లో జరిగిన దిష్టి బొమ్మ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తు ఆక్సిడెంట్ అయి కాలు విరిగిన జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ అన్న గారిని మరియు భవని రమేష్ అన్న గారిని ఈరోజు వెళ్లి పరామర్శించడం జరిగింది, నాతో పాటు సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నరికేల నరేష్ గారు, మచ్చుల విష్ణు గారు, విశ్వనాథ్ పర్యాద గారు, ముచ్చు పరమేష్ యాదవ్ గారు, మనోహర్ గారు పాల్గొన్నారు.



భైండ్ల శ్రీనివాస్
చైర్మన్
షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్
ఖైరతాబాద్ జిల్లా.

## కేసీఆర్ ఫామ్ హౌస్ దగ్గర దళితులను అవమానపరిచిన వారిపై అట్రాసిటీ కేసులను నామోదు చేయాలి డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఫ్రూజజ వైస్ చైర్మన్ రాజ డిపార్ట్‌మెంట్




ఈరోజు మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలో గల పోలీస్ స్టేషన్లలో మొన్న కేసీఆర్ ఫామ్ హౌస్ దగ్గర దళితులను అవమానపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ రాజ డిపార్ట్‌మెంట్,మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ గడ్డం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, జాన్సన్, బి బ్లాక్ అధ్యక్షులు రొట్టెల ధరన్,డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, నవీన్, సత్యం, మొదలగు నాయకులు పాల్గొన్నారు
జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్ జై భీమ్











స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది ఆచార్య వినోబా భావే జయంతి నేడు --- సెప్టెంబర్ 11 ..అహింస, సత్యం, సర్వోదయ సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించిన మహనీయుడు ఆచార్య వినోబా భావే. భూదాన ఉద్యమం ద్వారా భూమిలేని పేదలకు భూమి అందించేందుకు దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కల్పించిన ఆయన సేవలు చిరస్మరణీయం..సమాజంలో సమానత్వం, శాంతి, సోదరభావం నెలకొల్పేందుకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం..ఆచార్య వినోబా భావే జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు.!



స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ.. నల్లగొండ పట్టణ పరిధిలోని అర్హత కలిగిన బీసీ మహిళలు సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి...యాదీవీమీ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి... ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి ఉండాలి..కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించరాదు..18 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళలు అర్హులు...
ఆధార్ కార్డు తప్పనిసరి
ఆన్‌లైన్ దరఖాస్తు అనంతరం దరఖాస్తు ప్రతిని పత్రాలతో కలిసి నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి...
ఈ అవకాశాన్ని అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచన..

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్
బి. కృష్ణ వంశీ




అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# చమురు సెగ.. రూపాయి విలవిల!

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే మూడు కీలక అంశాలు ఒకేసారి ప్రతికూల దిశలో కదులుతున్నప్పుడు ఆందోళన చెందడం సహజం. పెట్రోల్, డీజిల్ ధరలపై ఒత్తిడి, పసిడి ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణత- ఈ మూడు పరిణామాలు ప్రస్తుతం సామాన్యుడి నుంచి వ్యాపార వర్గాల వరకు ప్రతి ఒక్కరినీ కలవరపెడుతున్నాయి. వీటికి తోడు అంతర్జాతీయంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలు, పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడిచమురు మార్కెట్‌లో అనిశ్చితి వంటి అంశాలు పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ప్రశ్న ఒక్కటే-




పెట్రో.. పసిడి.. రూపాయి.. చివరకు దారెటు? చమురు ధరల పెరుగుదల అనేది కేవలం వాహనదారుల జేబుపై పడే భారం కాదు. అది ఆర్థిక వ్యవస్థలోని దాదాపు ప్రతి రంగాన్నీ తాకే ప్రభావశీలమైన అంశం. భారతదేశం తన ఇంధన అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగినప్పుడు దిగుమతి బిల్లు పెరుగుతుంది. అదే సమయంలో దేశీయ కరెన్సీ బలహీనపడితే, విదేశీ మారకంలో చెల్లించాల్సిన మొత్తం మరింత భారమవుతుంది. అంటే చమురు ధర పెరగడం ఒక సమస్య అయితే, రూపాయి విలువ పడిపోవడం ఆ సమస్యను రెట్టింపు చేసే ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇంధన ధరల ప్రభావం రవాణా రంగంతో మొదలై వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగం, సరఫరా వ్యవస్థ, రిటైల్ మార్కెట్ వరకు విస్తరిస్తుంది. లారీలు, బస్సులు, ట్యాక్సీలు, సరుకు రవాణా వాహనాల నిర్వహణ వ్యయం పెరిగితే దాని ప్రభావం చివరకు వస్తువుల ధరలపై పడుతుంది. రైతులకు డీజిల్ ధర పెరగడం అంటే సాగునీటి పంపులు, వ్యవసాయ యంత్రాలు, పంట రవాణా వంటి అనేక ఖర్చులు పెరగడమే. పరిశ్రమలకు ఇంధన వ్యయం పెరిగితే ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. జుబాన్ రీక్ కరో' ఉద్యమమే మందు ఉత్పత్తిదారుడు ఆ భారాన్ని పూర్తిగా భరించలేకపోతే వినియోగదారుడిపైనే కొంత భాగాన్ని మోపాల్సి వస్తుంది. ఇదే ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రధాన మార్గాల్లో ఒకటి. ఇంధన ధరలు పెరిగినప్పుడు రవాణా ఖర్చులు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే ఆహారం నుంచి తయారీ వస్తువుల వరకు అనేక ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే చమురు ధరల కదలికను కేవలం పెట్రోల్ బంకుల వద్ద కనిపించే ధరలతో కొలవడం సరికాదు. దాని ప్రభావం కుటుంబ బడ్జెట్‌లోని అనేక అంశాలపై పరోక్షంగా కనిపిస్తుంది. ఇక రూపాయి విలువ విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే దిగుమతుల వ్యయం పెరుగుతుంది. చమురు మాత్రమే కాదు -ఎలక్ట్రానిక్ పరికరాలు, యంత్రాలు, కొన్ని పారిశ్రామిక ముడి పదార్థాలు, రసాయనాలు, ఇతర దిగుమతి ఆధారిత వస్తువుల ధరలపైనా ప్రభావం పడుతుంది. అయితే రూపాయి పతనానికి అంతా ప్రతికూలమే అని చెప్పలేం. ఎగుమతిదారులకు కొంత ప్రయోజనం లభించే అవకాశం ఉంటుంది. కానీ దేశ ఆర్థిక వ్యవస్థలో దిగుమతుల ప్రాధాన్యం అధికంగా ఉన్న పరిస్థితుల్లో కరెన్సీ బలహీనత ద్రవ్యోల్బణ ఒత్తిడిని పెంచే ప్రమాదం మాత్రం విస్మరించలేనిది. ఈ నేపథ్యంలో బంగారం మరో ప్రత్యేక కథ చెబుతోంది. సాధారణంగా అంతర్జాతీయ అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, మార్కెట్లలో అస్థిరత పెరిగినప్పుడు పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గుచూపుతారు. బంగారానికి అలాంటి సమయంలో డిమాండ్ పెరగవచ్చు. దేశీయంగా రూపాయి బలహీనపడటం కూడా రూపాయి లెక్కల్లో బంగారం ధర పెరగడానికి కారణమయ్యే అవకాశం ఉంది. అందుకే ఒకవైపు స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతుంటే మరోవైపు పసిడి ధరలు పైకి కదలడం కనిపిస్తుంది. అయితే బంగారం ధర ఎప్పుడూ ఒకే దిశలో పెరుగుతుందని భావించడం కూడా పొరపాటే. అంతర్జాతీయ వడ్డీ రేట్లు, అమెరికా డాలర్ బలం, కేంద్ర బ్యాంకుల విధానాలు, పెట్టుబడిదారుల సెంటిమెంట్, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై అంచనాలు వంటి అనేక అంశాలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. అందుకే రోజువారీ ధరల మార్పులను చూసి భయపడటం కన్నా, దీర్ఘకాలిక ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడం అవసరం. మరోవైపు స్టాక్ మార్కెట్లలో కనిపిస్తున్న ఒడిదుడుకులు కూడా ఈ సమీకరణంలో భాగమే. ముడిచమురు ధరలు పెరిగితే దిగుమతి ఆధారిత కంపెనీల ఖర్చులు పెరిగే అవకాశం ఉంటుంది. రూపాయి బలహీనపడితే విదేశీ మారకపు రుణాలు లేదా దిగుమతులపై ఆధారపడే సంస్థలపై ఒత్తిడి రావచ్చు. అదే సమయంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను తగ్గిస్తే మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరగవచ్చు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

## బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్ఎన్ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్ఎన్ఎల్ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

## పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు

ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.

ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.

శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.

రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.

పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాది లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే ర్టేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# వరుసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



# యూరో-ఆంకాలజీలో రోబోటిక్ శస్త్రచికిత్సలకు ప్రాధాన్యం

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవ వేడుకలు

ప్రపంచానికి పోరాటం నేర్పిన తెలంగాణ

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**నేరేడుచర్ల:- సెప్టెంబర్ 11 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం గంటవారిగూడెం గ్రామంలో ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవ వేడుకలను సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఒడిసెల రాళ్లు బట్టి ఒడి ఒడిగా కొడుతూ.... కారాపు నీళ్లు తెచ్చి కళ్ళల్లో చల్లుకుంటూ, అత్యంత నికృష్టుడు నిజాం నవాబు ను తెలంగాణ పొలిమేరల వరకు పరుగెత్తించి.... పరుగెత్తించి తరిమి కొట్టిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అని ప్రపంచం నివ్వరపోయేలా మట్టి మనుషులు ఏకమై ప్రజా ఉద్యమాల నిర్మించి ప్రజా కంటక పాలనను నిర్మూలించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసి మేము భారతీయులం అని గర్వంగా ఈనాడు మనం అందరం జీవించేలా చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు.

ఈనాడు మతోన్మాద శక్తులు దేవుడిని అడ్డం పెట్టుకొని అధికారం హస్తగతం చేసుకొని సకల సంపదలు ఉన్న భారతదేశాన్ని, అప్పుల భారతం గా మార్చి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి కార్మిక శ్రామిక వర్గాలను అన్యాయం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మతోన్మాద శక్తులపై మరొకసారి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్,మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఇన్సాఫ్ మండల కన్వీనర్ ఎస్ కే సయ్యద్ పాషా సోమగాని ప్రసాద్, ఎస్ వసంతరావు కుప్పాల వెంకటయ్య, కొత్తపల్లి సతీష్ బోదలదిన్న మాజీ ఉపసర్పంచ్ ముంత సైదులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## నెలకు 10 వరకు క్యాన్సర్ శస్త్రచికిత్సలు: డా. మధుసూధన్ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి): మూత్ర సంబంధిత వ్యాధులు, పురుషుల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్, మూత్రపిండాల మార్పిడి చికిత్సలకు ఆధునిక వైద్య సదుపాయాలతో సమగ్ర సేవలు అందిస్తున్నట్లు యశోద ఆసుపత్రుల సోమాజిగూడ విభాగానికి చెందిన యూరాలజీ, పురుషుల ఆరోగ్యం, మూత్ర-క్యాన్సర్, మూత్రపిండాల మార్పిడి నిపుణుడు డా. జి. మధుసూధన్ రెడ్డి తెలిపారు. వెంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోగి వయస్సు, ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రత, ఇతర అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించి, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక చికిత్సా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. వివిధ వైద్య విభాగాల నిపుణుల సమన్వయంతో రోగులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. మూత్రపిండాలు, మూత్రనాళాల్లో రాళ్లు, ప్రోస్టేట్ సమస్యలు, మూత్ర మార్గ ఇన్‌ఫెక్షన్లు, మూత్రం నిలిచిపోవడం వంటి సాధారణ సమస్యలతో పాటు సంక్లిష్టమైన మూత్ర సంబంధిత వ్యాధులకు ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. లేజర్, అంతర్మూత్ర చికిత్సా విధానాలతో రాళ్ల తొలగింపు, ప్రోస్టేట్ సమస్యలకు తక్కువ కోతతో శస్త్రచికిత్సలు, అంతర్దర్శక చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా అవసరమైన సందర్భాల్లో తక్కువ నొప్పితో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్సలో రోబోటిక్ శస్త్రచికిత్సలు: మూత్రపిండాలు, మూత్రాశయం, ప్రోస్టేట్ తదితర క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ శస్త్రచికిత్సలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు డా. మధుసూధన్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నెలకు సుమారు 10 రోబోటిక్ మూత్ర-క్యాన్సర్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ ఏ దశలో




ఉంది, రోగి ఆరోగ్య పరిస్థితి, ఇతర అనారోగ్య సమస్యలు, వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకుని చికిత్సా విధానాన్ని నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన సందర్భాల్లో ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పురుషుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: పురుషుల వంధ్యత్వం, అంగస్తంభన సమస్యలు, లైంగిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి సమస్యలను వ్యక్తిగత విషయాలుగా భావించి చాలామంది చికిత్సకు దూరంగా ఉంటున్నారని, అయితే సకాలంలో వైద్య సలహా తీసుకుంటే సమస్యను గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని తెలిపారు. రోగుల గోప్యత, గౌరవాన్ని కాపాడుతూ సున్నితమైన వైద్య విధానంతో సేవలు అందిస్తున్నామని చెప్పారు. కిడ్నీ మార్పిడికి సమగ్ర సేవలు: మూత్రపిండాల మార్పిడి అవసరమైన రోగులకు శస్త్రచికిత్సకు ముందు నుంచి అనంతర పర్యవేక్షణ వరకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దాత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వైద్యపరమైన అంచనాలు, చిన్న రంధ్రాల శస్త్రచికిత్స విధానంలో దాత మూత్రపిండం తొలగింపు, మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం నెలకు సుమారు ఐదు మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం కూడా రోగి, దాతకు నిరంతర వైద్య పర్యవేక్షణ, అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని పేర్కొన్నారు. చికిత్సకు సంబంధించిన అంశాలపై రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందం, సమగ్ర వైద్య సదుపాయాలతో రోగి కేంద్రిత సేవలు అందించడమే తమ లక్ష్యమని డా. మధుసూధన్ రెడ్డి పేర్కొన్నారు. మూత్ర సంబంధిత, పురుషుల ఆరోగ్య లేదా మూత్రపిండాల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో నిపుణులను సంప్రదించాలని సూచించారు. వ్యాధిని ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే అనేక సమస్యలను సమర్థంగా నియంత్రించవచ్చని తెలిపారు. సమావేశంలో పర్యవేక్షకుడు ఎస్. వినోద్, నిర్వాహకుడు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల తీరును నిరసిస్తూ శాలిగౌరారం మండల కేంద్రంలో ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఈరోజు శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి మండల అధ్యక్షులు చింత దనుంజయ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ,అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిచింత ధనుంజయ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తాతా మధును శాశ్వతంగా ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మహిళా అధికారులపై చేసిన దాడులను ఖండిస్తున్నామని,ఎర్రబెల్లికి దళితులు వచ్చారని,పసుపు నీళ్లతో శుద్ధి చేయడమంటే బిఆర్ఎస్ పూర్తిగా దళిత వ్యతిరేక పార్టీ అని అన్నారు. ప్రజల్లో ఆదరణ తగ్గిపోయి ఫామ్ హౌస్ కి పరిమితమైన కేసీఆర్ ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వ లేక తమ దొర అహంకారాన్ని నిరూపిస్తున్నాడని,దళిత స్పీకర్ ను అవమాన పరిచారు.అసెంబ్లీ సమావేశాల రూల్స్ కు విరుద్ధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించడం సభ్య సమాజం గమనిస్తుందన్నారు.ఆనాడు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి అమలు చేయకపోగా ఆనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్యను, కొప్పుల ఈశ్వర్ ను అవమానించిన చరిత్ర కెసిఆర్ కు ఉంది. ప్రతిపక్ష నేతగా



ఆనాడు మల్లు భట్టి విక్రమార్క అంటే దళితుడి ప్రతిపక్ష నేతగా ఉన్నాడని కెసిఆర్ తమ అక్కసు తో భట్టి విక్రమార్కలు ప్రతిపక్ష నేతగా లేకుండా చేశారన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు నిన్ను మరోసారి బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు నిస్సిగ్గుగా ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ,మార్కెట్ వైస్ చైర్మన్ నరిగె నర్సింహా, వివిధ గ్రామాల సర్పంచ్ లు పాపారావు, లక్ష్మయ్య, యాదయ్య, సురేందర్ రెడ్డి,వంగూరి కవిత వెంకన్న, నర్సింహ ,మాజీ సర్పంచ్ లు రవి,భూపతి వెంకన్న,షేక్ ఇంతియాజ్, అంజయ్య, మాజీ యంపిటీసి తీర్పారి మల్లయ్య,నోముల జనార్దన్,జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేవరకొండ జయరాజ్,బోడ దానయ్య, జమ్ము అశోక్,పల్స సైదులు, మంగదుడ్ల శ్రీనివాస్, తాటిపాముల రవి,చిత్తలూరి జీడికల్లు, తొట్ల పుల్లయ్య,కంది మహేష్, ఐతగోని వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి, సాయి గణేష్, నాగార్జున, మధు, శివ, సురేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణం

అసెంబ్లీకి రాకుండా బీఆర్ఎస్ రచ్చ : హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి

**హన్మకొండ,అన్వేషనేత్రం :**

బీఆర్ఎస్ పార్టీ బీజేపీ నడుస్తున్న బాటలోనే పయనిస్తోందని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యవహరించడం క్షమించరాని నేరమని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులపై వివక్ష ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతంలో దళితులు నడిచిన ప్రదేశాలను బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అనాగరిక, మూఢనమ్మకాల చర్య అని మండిపడ్డారు. సమాజంలో అంటరానితనాన్ని ప్రోత్సహించేలా వ్యవహరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

దళితులను కేసీఆర్ మోసం చేశారు కేసీఆర్ మొదటి నుంచీ దళిత వ్యతిరేక వైఖరితోనే వ్యవహరించారని వెంకట్రామిరెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడినే మొదటి ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దగా చేశారని, ప్రతీ దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ రాజయ్యను ఎటువంటి సరైన కారణం లేకుండానే ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి దళితులను తీవ్రంగా




అవమానించారన్నారు. తమ కేబినెట్‌లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానని కేసీఆర్ వ్యాఖ్యానించడం ద్వారానే దళితుల పట్ల ఆయనకున్న వ్యతిరేకత స్పష్టమైందన్నారు. దళిత నేత అయిన సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఎదుగుదలను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి ఫిరాయింపులకు ప్రోత్సహించారని విమర్శించారు.

శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకోవడానికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద రచ్చ చేశారని దుయ్యబట్టారు. "బడికి వెళ్లని వారిని బడి దొంగలు అన్నట్లే.. ప్రజల సమస్యలపై చర్చించే అసెంబ్లీ సమావేశాలను ఎగ్గొడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, కేసీఆర్‌ను ప్రజలు 'అసెంబ్లీ దొంగలు' అని పిలుస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు, అధికారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా తిప్పికొడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి ఇంటికీ 10కి పైగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,19,931తో దేశంలోనే 2వ స్థానంలో ఉందని, త్వరలో 1వ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పాలనకు ప్రజల మద్దతు ఉమ్మడి: అనంతరం కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ.. ఒక స్వతంత్ర రాజకీయ సర్వే ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు 41.1 శాతం ప్రజామోదం లభించిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు మరో 10 ఏళ్లపాటు కాంగ్రెస్ సర్కారునే ఆశీర్వదిస్తారని చెప్పారు. తెలంగాణ తలసరి ఆదాయంలో త్వరలో కర్ణాటకను అధిగమించి 1వ స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక, ఆరోగ్య సూచీల్లో రాష్ట్రం ముందంజలో ఉన్నట్లు ప్రపంచ బ్యాంక్, ఆర్బీఐ, నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వాలు ధ్రువీకరించాయని, వీటిని జీర్ణించుకోలేకే ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బందెల భద్రయ్య, ఆరూరి సాంబయ్య, వీసం సురేందర్ రెడ్డి, మహమ్మద్ రహమతుల్లా, హర్షం అశోక్, మేడారపు సుధాకర్ నేత, అచ్చ వర్ష, రోషన్ గైక్వాడ్, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీస్-ప్రజల భాగస్వామ్యంతో 'సంఘమిత్ర' ప్రారంభం: వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్

ప్రతి మహిళా ఒక 'సంఘమిత్ర'గా మారి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలి -- సీపీ శ్వేత

**హన్మకొండ,అన్వేషనేత్రం :**

మత్తు పదార్థాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువత, మహిళలు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ -- ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన 'సంఘమిత్ర' కార్యక్రమాన్ని శుక్రవారం హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్, ఆఫీస్ బేరర్స్, మెప్మా సభ్యుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా 1,000 మంది సభ్యుల ఆధారంగా సుమారు 1.60 లక్షల మంది సభ్యులకు, వారి ద్వారా జిల్లాలోని ప్రతి కుటుంబానికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా



పెట్టుకున్నారు.

ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ గారు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

తల్లుల పాత్ర అత్యంత కీలకం: ప్రతి తల్లి తన పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారితో మాట్లాడాలన్నారు.

సమాచారం అందిస్తే రివార్డులు: డ్రగ్స్, గంజాయి వినియోగం, విక్రయం, సరఫరా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచి రివార్డులు అందజేస్తామని చెప్పారు.

కౌన్సెలింగ్ ం వైద్య సహాయం: డ్రగ్స్‌కు బానిసైన వారిని దూరం పెట్టకుండా కౌన్సెలింగ్, వైద్య సహాయం, కుటుంబ సహకారం అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చన్నారు. "మను యువతను కాపాడుకోవడం మనందరి బాధ్యత.. డ్రగ్స్‌కు చీూ చెప్పండి -- జీవితానికొ జుూ చెప్పండి" అని సీపీ శ్వేత పిలుపునిచ్చారు.

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గారు మాట్లాడుతూ మహిళా సంఘాలకున్న బలమైన నెట్‌వర్క్‌ను డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి వినియోగించాలని, పిల్లలు డబ్బులు అడిగినప్పుడు వాటిని దేనికి ఖర్చు చేస్తున్నారో గమనించాలని సూచించారు. సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత గారు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వ్యక్తుల్లో కనిపించే లక్షణాలు, వ్యసనం నుంచి బయటపడేలా సహాయపడే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని, టీ-నాబ్ (౧+ చీూదీ) ద్వారా డి-అడిక్షన్ చికిత్స అందించవచ్చని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గతంలో డ్రగ్స్ బానిసై కోలుకున్న వ్యక్తి తన అనుభవాలను పంచుకోగా, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థినులు అవగాహన స్కిట్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్డీఏ పీడీ శ్రీను, మెప్మా పీడీ రాజేశ్వర్, ఏసీపీలు నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## ఆరోగ్య తెలంగాణ సాధనలో 'పోషణ మాసం' కీలక పాత్ర: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి

**హన్మకొండ,అన్వేషనేత్రం :**

మాతా, శిశు మరణాలను నివారించడంతో పాటు ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూ) చైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో "పోషణ మాసం - 2026" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి 'పోషణ మేళా'ను సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ పాల్గొని గర్భిణులకు సాంప్రదాయబద్ధంగా "శ్రీమంతం" నిర్వహించి శ్రీమంతపు సారెను అందజేశారు. అలాగే 7 నెలలు నిండిన చిన్నారులకు "అన్నప్రాసన" కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఐఔూ విశ్వజ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, ఐ=ఈూ, ఈూ, ఆయుష్ ఈూవీ, జఈూాలు, పోషణ్ అభియాన్ టీమ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి,అన్వేషనేత్రం :**

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని ఆయన కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు.



అన్వేషనేత్రం

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులను వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :11 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట జిల్లాలో మూడు నియోజక వర్గాలలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం కలెక్టరేట్ వి సి హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 200 కోట్ల రూపాయల వ్యయంతో హుజూర్నగర్ నియోజకవర్గం గడ్డిపల్లి, కోదాడ నియోజక వర్గం చిలుకూరు, తుంగతుర్తి నియోజకవర్గం తొండ లలో మొత్తం 3 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరుగుతుందని, నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పనులను అనుకున్న సమయానికి పూర్తి చేయాలని పనులను నాణ్యత ప్రకారం ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఇచ్చిన ఆర్కిటెక్చర్ డిజైన్ ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలినటువంటి సమగ్ర శిక్ష అభియాన్ పనులను కూడా అనుకున్న సమయం ప్రకారం పూర్తి చేయాలని ఇట్టి పనుల పురోగతిపై ప్రతివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సూపరిండెంట్ ఇంజనీర్ భాను ప్రసాద్, డిఇఓ అశోక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ కుమార్, ఏ ఈ ఓబులేష్, గుత్తందారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి

## ఆధునిక సాంకేతికతతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### ప్రజావాణి, భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 11 ( అన్వేషనేత్రం ): జిల్లాలో రెవెన్యూ సేవలను మరింత వేగవంతం చేసి, ప్రజలకు వేగంగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గ్రామీణ రెవెన్యూ సర్వేల నుంచి మొదలుకొని ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వరకు ప్రతి అంశంలోనూ పారదర్శకత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను తగ్గించి, ప్రజలకు మేలైన సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. శు







క్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో భూ భారతి, ప్రజావాణి దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా చేపడుతున్న గ్రామ సర్వే ప్రక్రియ ఇకపై మరింత సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు. తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో ప్రతివారం పురోగతి నివేదికలు అందిస్తూ, సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించేందుకు అధునాతన ఏఐ, డిజిటల్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గంటల సమయం పట్టే నివేదికలు, డ్రాఫ్టింగ్ పనులను సాంకేతికత ద్వారా కేవలం కొన్ని నిమిషాల్లోనే నాణ్యతతో పూర్తి చేయవచ్చని వెల్లడించారు. దీనివల్ల అధికారుల పనిభారం తగ్గడమే కాకుండా, పౌరులకు వేగవంతంగా సేవలు అందుతాయన్నారు. భూసమస్యలపై ప్రత్యేక దృష్టి మండలాల వారీగా దీర్ఘకాలంగా వేధిస్తున్న ప్రధాన భూసమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులతో పాటు 60 రోజులకు పైబడి పెండింగ్‌లో ఉన్న భూభారతి కేసులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ బి. హరి సింగ్ డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సంబంధిత సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన బ్యాంకు ఉద్యోగులు..

**600 మందితో నల్లగొండలో ర్యాలీ.. డిమాండ్ల సాధనకు ఉద్యమబాట**

**మూడు రోజుల సమ్మెకు సిద్ధం.. పరిష్కారం కాకుంటే నిరవధిక సమ్మె**

**నల్లగొండ, సెప్టెంబర్ 11 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందంటూ బ్యాంకు ఉద్యోగులు నల్లగొండలో కదంతొక్కారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు గురువారం పట్టణంలో భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 600 మంది ఉద్యోగులు తరలివచ్చి తమ డిమాండ్లపై గళమెత్తారు. క్లాక్‌టవర్ వద్ద ఉన్న ఎస్‌బీఐ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఎస్‌బీఐ









ప్రాంతీయ వ్యాపార కార్యాలయానికి చేరుకుని అక్కడ నిరసన చేపట్టారు. ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని, పనితీరు ఆధారిత ప్రోత్సాహక చెల్లింపుల్లో కొనసాగుతున్న వివక్షను తొలగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ సమానమైన, న్యాయమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు. 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందంలో ఇంకా పరిష్కారం కాని అంశాలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినదించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాంకు పెన్షనర్ల పింఛను నవీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఐదు రోజుల పని విధానం కోసం డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేయడం అన్యాయమన్నారు. బ్యాంకింగ్ రంగ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల మధ్య ప్రోత్సాహక చెల్లింపుల విషయంలో వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ సమాన అవకాశాలు, న్యాయమైన విధానం కల్పించాలని డిమాండ్ చేశారు. వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను పరిష్కరించడంలోనూ, పెన్షనర్ల పింఛను నవీకరణపై నిర్ణయం తీసుకోవడంలోనూ ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల సమ్మె నిర్వహిస్తామని, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎఐబీఈఏ నాయకులు కె. ఈశ్వర్, రాజశేఖర్, ఎన్‌సీబీఈ నాయకులు టి. సుమన్ కుమార్, ఎస్. నరసింహ, ఎఐబీఓసీ నాయకులు టి. శ్రామిక్‌తో పాటు ఎన్‌వీటీ, యాదయ్య, ప్రవీణ్, జీవన్, మాధవరెడ్డి, సింగం రాజు, సతీష్ రెడ్డి, యుగంధర్, ప్రియాంక, సిందూర, సాయి రాయి, మాధవి, సుగుణ్, మహిపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

### బ్యాంకు ఉద్యోగుల హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 11 ( అన్వేషనేత్రం ): బ్యాంకు ఉద్యోగస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేసి ఉద్యోగుల హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎన్ సి బి ఈ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అయితగాని మహేష్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా సూర్యాపేటలో బ్యాంకు ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా







మాట్లాడుతూ వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు శనివారాలు సెలవులు ఉండగా, మిగిలిన రెండు శనివారాలను కూడా సెలవు దినాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కస్టమర్లకు బ్యాంకు సేవలు సాయంత్రం నాలుగు గంటలకే ముగిసినా, ఉద్యోగులు మాత్రం రాత్రి తొమ్మిది, పది గంటల వరకు విధులు నిర్వహిస్తున్నారని, తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఐదు రోజుల పనిదినాలు అమలు చేసినా కస్టమర్లకు ఇబ్బంది కలగకుండా సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ అదనంగా 40 నిమిషాల పాటు సేవలు అందించేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దీనిపై భారతీయ బ్యాంకుల సంఘంతో ఒప్పందం జరిగినప్పటికీ రెండున్నరేళ్లు దాటినా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. పనితీరు ఆధారిత ప్రోత్సాహకంలోనూ ఉద్యోగుల మధ్య వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. బ్యాంకుల లాభాల్లో ఉద్యోగుల శ్రమ కీలకమని, అందుకు అనుగుణంగా న్యాయమైన ప్రోత్సాహకం అందించాలని కోరారు. కింది స్థాయి ఉద్యోగులకు 15 రోజుల జీతం ప్రోత్సాహంగా , పైస్థాయి అధికారులకు 365 రోజుల జీతం ప్రోత్సాహంగా ఇవ్వడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకులను బలహీనపరిచి భవిష్యత్తులో ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగులను విభజించి పాలించే విధానాన్ని సహించబోమని స్పష్టం చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. భాస్కర్,నీలా శ్రీనివాస్, ఫణి, వంశీ, ఎస్ రామకృష్ణ, అలీం, శ్రీధర్, నరేష్, వెంకటేశ్వర్లు, వికాస్, సురేష్,నవీన్, కిషోర్, కృష్ణ హేమలత, ప్రియాంక, సౌజన్య, నాగిరెడ్డి, నందన్, ఉమ మహేష్, చిట్టిబాబు, పవన్ శర్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం 18, 19న రిలే నిరాహార దీక్షలు

### నల్గొండ కలెక్టరేట్ ఎదుట టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో దీక్షలు

### జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 11 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో ఈ నెల 18, 19 తేదీల్లో నల్గొండ కలెక్టరేట్ ఎదుట రెండు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)--ఐజేయూ నల్గొండ జిల్లా కమిటీ ప్రకటించింది. దీక్షలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి శుక్రవారం జర్నలిస్టులతో కలిసి నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల సాధన కోసం శాంతియుత పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, రెండు రోజుల రిలే నిరాహార దీక్షలకు అనుమతి మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు







గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పలుమార్లు ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు తాత్కాలిక హామీలకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సలీం, జిల్లా నాయకులు యాదయ్య, సాక్షి శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్, చింత యాదయ్య, రామ్‌ప్రసాద్, రెడ్డిపల్లి యాదగిరి, రెమిడాల మధు, ముచ్చర్ల విజయ్, కారింగు శ్రీనివాస్, దశరథ్, సాగర్, మదనాచారి, అశోక్, లింగయ్య, మహిళా జర్నలిస్ట్ స్రవంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్

**నల్గొండ, అన్వేషనేత్రం :**

ఈ నెల 18, 19 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట టీయూడబ్ల్యూజే ఐజేయు రిలే నిరాహార దీక్షలు...ప్రభుత్వం జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్. దీక్షలకు అనుమతి కోరుతూ డీఎస్పీ కె. శివరాంరెడ్డికి వినతిపత్రం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం... ఈఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి మామిడి మహేందర్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ విధానాలు మార్చాలి!

**బకాయిలు చెల్లించాలి.. పాత గోనె సంచులు వెనక్కి తీసుకోవాలి**

**13 అంశాలపై నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం డిమాండ్**

**నల్లగొండ, సెప్టెంబర్ 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ బియ్యం) ప్రక్రియలో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం డిమాండ్ చేసింది. ధాన్యం కేటాయింపుల నుంచి సీఎంఆర్ బియ్యం అప్పగింత వరకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో మార్పులు చేయాలని కోరుతూ సంఘం అధ్యక్షుడు కర్ణాటి నారాయణ నేతృత్వంలో ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ధాన్యం సేకరణ సమయంలో పరీక్షా మిల్లింగ్ ఆధారంగా సీఎంఆర్ పరిమాణాన్ని నిర్ణయించాలని, రబీ పంట కాలంలో ఉడికించిన బియ్యాన్ని రెండు విడతల్లో అప్పగించేందుకు అవకాశం కల్పించాలని సంఘం కోరింది. ఏళ్ల తరబడి మిల్లుల్లో పేరుకుపోయిన పాత ఖాళీ గోనె సంచులను ప్రభుత్వం తిరిగి తీసుకోవాలని, లేకపోతే ఒక్కో సంచికి రూ.10 ధర నిర్ణయించాలని విజ్ఞప్తి చేసింది. పనికిరాని సంచులకు రూ.5 చొప్పున ధర చెల్లించాలని కోరింది. ధాన్యం సేకరణకు వినియోగించే ఖాళీ సంచుల మరమ్మతులు, నిర్వహణకు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వం భరించాలని తెలిపింది. ప్రతి పంట కాలంలో మిల్లర్లకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించడంతోపాటు, గతంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీఎంఆర్ ఒప్పందం ఇరుపక్షాలకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు రూపొందించాలని కోరింది. మిల్లులకు 200 హార్స్‌పవర్ వరకు తక్కువ ఉద్రిక్తత విద్యుత్ సరఫరా కేటగిరీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. టెండర్ ధాన్యానికి సంబంధించిన మార్కెట్ రుసుముల విషయంలో మార్కెట్ లైసెన్సుల పునరుద్ధరణకు అవకాశం కల్పించాలని కోరింది. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేని మిల్లులపై భౌతిక తనిఖీల పేరుతో అనవసర ఒత్తిడి తీసుకురావద్దని స్పష్టం చేసింది. మిల్లింగ్ సమయంలో ఏర్పడే నష్టం, రంగు మారిన బియ్యం, నూకలు, పరము తదితర కారణాలతో సహజంగా వచ్చే 15 నుంచి 20 శాతం తరుగును పరిగణనలోకి తీసుకోవాలని, దీనిపై మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా చూడాలని కోరింది. సీఎంఆర్ బియ్యం నిల్వకు తగిన స్థలాన్ని ముందుగానే ఏర్పాటు చేసి, మిల్లింగ్ పూర్తయిన బియ్యాన్ని ప్రభుత్వానికి సజావుగా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. గడువులోపు బకాయిలు చెల్లించని మిల్లర్లపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నా,



ప్రభుత్వానికి ఇబ్బంది కలగకుండా మిల్లర్లు సహకరిస్తారని సంఘం తెలిపింది. మొత్తం 13 అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం చూపాలని కోరింది. వినతిపత్రం ప్రతులను జిల్లా పౌరసరఫరాల అధికారి, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులుగా కర్ణాటి నారాయణ,గౌరవ అధ్యక్షులుగా చిట్టిపోలు యాదగిరి,ఉపాధ్యక్షులుగా తెరేటిపల్లి హనుమంతు, ప్రధాన కార్యదర్శి రేపాల భద్రాద్రి రాములు,సంయుక్త కార్యదర్శి కండె రామకృష్ణ, కోశాధికారి తొనుపునూరి వెంకటేశ్వర్లు. ఇతర రైస్ మిల్లర్ యజమానులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



అన్వేషనేత్రం

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ



**అన్వేషనేత్రం హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్, హెచ్.ఎం.డి.ఏ ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాలను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నాడు పంపిణీ ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ సభ్యులతోపాటు సాధారణ పౌరులకు మట్టి గణేష్ ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి ,రమేష్ వరికుప్పల, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అమిత్ బట్టు, ముత్యాల సత్తిబాబు , ఎన్. ఉమా దేవి, మనం నాగరాజు, హెచ్.ఎం.డి.ఏ ఎస్. ఈ అప్పారావు, డిప్యూటీ ఈ ఈ గణేష్, అసిస్టెంట్ ఈ ఈ ఆశుతోష్ వర్మలు గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా మట్టి గణేష్ విగ్రహాలను ప్రెస్ క్లబ్ పాలకమండలి హెచ్.ఎం.డి.ఏ నేతృత్వంలో పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేష్ విగ్రహాలను పూజించాలని ప్రెస్ క్లబ్ పాలకమండలి విజ్ఞప్తి చేసింది.

# బీఆర్ఎస్ కు ప్రజల్లో ఆదరణ లేదు.. అందుకే మహిళా కమిషన్ డ్రామాలు.. ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఫైర్

**అన్వేషనేత్రం,హైదరాబాద్:**

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోంది. ముఖ్యమంత్రి గారు నిర్వహించిన ఫ్లాష్ సర్వేలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల పూర్తి ఆశీర్వాదం ఉందని





స్పష్టంగా తేలింది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉన్నారని ఈ సర్వే మరోసారి స్పష్టం చేసింది.ప్రజల్లో బీఆర్ఎస్ కు ఆదరణ లేదనే విషయం తేటతెల్లం కావడంతో ఆ పార్టీ నాయకులు దిక్కుతోచని పరిస్థితుల్లో మహిళా కమిషన్ ను ఆశ్రయించే స్థాయికి దిగజారారని ఎద్దేవా చేశారు.మహిళల పట్ల బీఆర్ఎస్ కు ఎంత గౌరవం ఉందో వారి సొంత చెల్లి కవిత గారే గతంలో చెప్పారు. ఆ విషయాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. ఇప్పుడు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు ఉందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.

అసెంబ్లీలో 22-వా అంశంపై చర్చ జరుగుతుంటే బాధ్యతగా సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్న బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ దళిత సమాజాన్ని అవమానించిన చరిత్ర బీఆర్ఎస్ దే. ఆనాడు డిప్యూటీ సీఎం రాజయ్య గారిని, కొప్పుల ఈశ్వర్ గారిని అవమానించిన తీరును తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. దళితులు, మహిళలు, బలహీన వర్గాల పట్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు గమనించారు. అందుకే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ను తిరస్కరించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారు.ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ కే ఉంది.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్ తోనే ఉంది. బీఆర్ఎస్ ఎన్ని రాజకీయ డ్రామాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది" అని వేముల వీరేశం గారు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ తాత మధుపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ వరంగల్ జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్**



**అన్వేషనేత్రం వరంగల్, సెప్టెంబర్ 11 :**

ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడిన కారం కులం పేరుతో దూషించినందుకుగాను మధుపై ఎస్సి ఎస్టి కేసు నమోదు చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ కోరారు.ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుపై వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు ఇల్లందుల సమ్మయ్య, బొమ్మెర నరేందర్,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య తో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

**బీఆర్ఎస్ అహంకారానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు : పటేల్ రమేష్ రెడ్డి**

**అన్వేషనేత్రం, సూర్యాపేట:**

దళితులు ఉన్నత స్థానాల్లో ఎదిగితే బీఆర్ఎస్‌కు ఓర్వలేకపోతోంది..శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది స్పీకర్‌ను, ఆయన కుటుంబాన్ని కించపరిచే వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. దళితులు ఉన్నత పదవుల్లోకి ఎదగడాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడెం వెంకట రమణ, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం విమర్శించారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్పీకర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు వింటే బాధ కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.దూడెం వెంకట రమణ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితులపై ఏనాడూ నిజమైన ప్రేమ లేదని ఆరోపించారు.రాజ్యాంగపరంగా అమలులో ఉన్న రిజర్వేషన్లను అమలు చేయడం తప్ప దళితుల సంక్షేమం, సాధికారత కోసం ఆయన మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని విమర్శించారు.గతంలో దళితుడైన మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో ఆయనకు సమాన హోదా, గౌరవం ఇవ్వాల్సి





వస్తుందనే ఉద్దేశంతోనే ప్రతిపక్ష హోదా కల్పించలేదని ఆరోపించారు. ప్రస్తుతం దళితుడు గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభ స్పీకర్‌గా ఉన్న నేపథ్యంలో ఆయనను గౌరవిస్తూ లేచి నిలబడి "అధ్యక్షా" అని సంబోధించాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు.ప్రతిపక్ష నాయకుడిగా అన్ని సదుపాయాలు, హోదా అనుభవిస్తూ కూడా శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం శాసనసభ పట్ల బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోందన్నారు.

**ప్రజా సమస్యలపై చర్చించకుండా గందరగోళం ఎందుకు?**

శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉన్నప్పటికీ దాన్ని వినియోగించుకోకుండా బీఆర్ఎస్ నాయకులు సభ వెలుపల గందరగోళం సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.చొక్కాలు విప్పేసి, పోలీసుల పట్ల ఇష్టారీతిన వ్యవహరించడం ప్రజాప్రతినిధులకు తగదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధిస్తూ, ప్రెస్‌మీట్లలో ఇష్టానుసారంగా మాట్లాడటం ద్వారా బీఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల చొక్కాలు ధరించి వివిధ నినాదాలు, రాతలు ప్రదర్శిస్తూ అసెంబ్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడం శాసనసభ నియమ నిబంధనలకు విరుద్ధమని అన్నారు. వారిని అడ్డుకున్న పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, పోలీసు వ్యవస్థను కించపరిచేలా వ్యవహరించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసుల పట్ల వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే అది శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలని సూచించారు.శాసనసభ స్పీకర్ పదవికి భంగం కలిగించేలా, స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఉద్దేశించి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సినవని అన్నారు. రాజ్యాంగం, శాసనసభ, స్పీకర్ పదవి, పోలీసు వ్యవస్థ వంటి ప్రజాస్వామ్య సంస్థలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలకు రాజకీయాల్లో తావివ్వకూడదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

**పినాకిల్ విద్యాసంస్థల అధినేత మదార్( మంచి మనసున్న మహారాజు)**

**నేరేడుచర్లలో పినాకిల్ పాఠశాల విద్యార్థుల భారీ ర్యాలీ**

**నేరేడుచర్ల: సెప్టెంబర్11 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శుక్రవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలకు స్వస్తి పలికి, పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను పినాకిల్ పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారు చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మార్గదర్శకత్వంలో విద్యార్థులే స్వయంగా మట్టిని సేకరించి, అత్యంత నైపుణ్యంతో ఈ విగ్రహాలను రూపొందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పినాకిల్ పాఠశాల విద్యార్థులు నేరేడుచర్ల పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో మట్టి వినాయక విగ్రహాలు, పర్యావరణ నినాదాల




ప్లకార్డులు పట్టుకుని పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు ఇంటింటికీ తిరుగుతూ మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను, రసాయన విగ్రహాల వల్ల జరిగే నష్టాలను పట్టణ ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. పినాకిల్ విద్యాసంస్థల అధినేత మదార్ సార్ మాట్లాడుతూ "కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, సమాజం పట్ల బాధ్యతను, పర్యావరణం పట్ల అవగాహనను పెంపొందించుకోవడమే నిజమైన విద్య అని మన విద్యార్థులు నిరూపించారు. "మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం"అనేది కేవలం ఒక నినాదం కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత కావాలి అని అన్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల మన నీటి వనరులు కలుషితమై జీవకోటికి ముప్పుగా మారుతున్నాయి అని, ఈ ముప్పు నుండి ప్రకృతిని కాపాడటానికి మన పాఠశాల పిల్లలు ఉపాధ్యాయుల సహాయంతో మట్టిని సేకరించి, తమ చేతులతో వినాయకుడిని మలచడమే కాకుండా, పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా ప్రజల్లో చైతన్యం తేవడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ వినాయక చవితికి మనమందరం మట్టి వినాయకులనే పూజించి, పిల్లలు చూపిన ఈ పర్యావరణ హిత మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు ప్రజలందరికీ మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




# పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు స్కూలు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం

**నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి చేతుల మీదగా ప్రారంభం**

**నేరేడుచర్ల:- సెప్టెంబర్ 11 అన్వేషనేత్రం**



పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన స్కూల్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ముఖ్య అతిథిగా విచ్చేసిన నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు సౌకర్యాలలో భాగంగా స్కూల్ యూనిఫామ్ రెండు జతలు అందించడం ఆనందకరమని ఇటువంటి సదుపాయాలను సద్వినియోగపరచుకొని విద్యార్థులు చదువులలో రాణించాలని కోరారు, కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్ నాగరాజు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు టీఎంసీ మెప్మా శ్వేత బృందం ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# హమారా ప్రసాదు ను వెంటనే అరెస్టు చేయాలి

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మేక వెంకన్న**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :11 ( అన్వేషనేత్రం ): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ ఒక పుస్తకం రాస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాదను వెంటనే అరెస్టు చేయాలి అంటూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మేక వెంకన్న అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ అనే పుస్తకం రాస్తూ అంబేద్కర్ గారిని ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా నేత నీచ పదజాలంతో దీక్షిస్తున్నారని మరియు దళితులను అంబేద్కర్ వాదులను ఇతర మతాలను దూషిస్తూ ఈ దేశంలో కోట్లాది గా ఉన్న అంబేద్కర్




వాదులను ఇతర మతాల వారిని దూషిస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తూ విద్వేషాలకు రెచ్చగొట్టే విధంగా ఫేస్బుక్లో యూట్యూబ్లో పోస్ట్ చేస్తూ వీడియోలు పెడుతున్నారని ఇలాంటి హమారా ప్రసాద్ అనే రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షుడు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అతనిని అరెస్టు చేసి కఠినమైన శిక్ష వేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇతని వాక్యాలు మూలంగా అంబేద్కర్ వాదులు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు క్రైస్తవ ముస్లిం మతాల వారి మనోభావాలను దెబ్బతీస్తున్నాయని కాబట్టి ఇతనిపై దేశ ద్రోహి మరియు ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్ని సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చందాదాసు, జిల్లా అధ్యక్షులు బోయిన అఖిల్, జిల్లా నాయకులు మద్దూరి కుమార్, దాసరి దేవయ్య నాగరాజు, వరుణ్, ప్రేమ్,వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# భారత్, ఆఫ్ఘనిస్తాన్ సిరీస్ కు వైభవ్

భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్ లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. టీమిండియాలో పలు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సంజూ శాంసన్, జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా.. జింబాబ్వే పర్యటనలో ఉన్న రింకూ సింగ్‌ను ఈ మ్యాచ్‌ల నుంచి తొలగించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా.. జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డిల సెలెక్షన్ వారి ఫిట్‌నెస్ ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఇబ్రహీం జద్రాన్ నాయకత్వం వహిస్తున్నారు. ఇండియాలో ఈ టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ లో ప్రత్యక్షప్రసారం కానుంది. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూడాలనుకునే అభిమానులు ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ను వీక్షించవచ్చు. ఈ మూడు మ్యాచ్‌లు సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. భారత క్రికెట్ అభిమానులు ఈ సిరీస్‌లో ఉత్కంఠభరితమైన పోటీలను ఆశించవచ్చు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .

టీమిండియా జట్టు : శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా .

ఆఫ్ఘనిస్థాన్ జట్టు: ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహ్మాన్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, గుల్బాదిన్ నాయబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగియలై ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబుర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫరూకీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, నవీన్-ఉల్-హక్

భారత్- ఆఫ్ఘనిస్తాన్ టీ20 సిరీస్ పూర్తి షెడ్యూల్ మొదటి టీ20 - సెప్టెంబర్ 13, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) రెండో టీ20 - సెప్టెంబర్ 15, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) మూడో టీ20ఐ - సెప్టెంబర్ 17, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ)






# బెంగళూరుకు హార్దిక్ పాండ్యా!?

భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను తన శాశ్వత శిక్షణా కేంద్రంగా మార్చుకుంటూ బెంగళూరుకు తరలివెళ్లాడు. దీంతో బీసీసీఐ అత్యాధునిక శిక్షణా కేంద్రాన్ని శాశ్వత ప్రాక్టీస్ బేస్‌గా ఎంచుకున్న మొదటి భారత క్రికెటర్‌గా హార్దిక్ నిలవనున్నాడు. సాంప్రదాయకంగా భారత కేంద్ర ఒప్పంద ఆటగాళ్లు ప్రధానంగా గాయాల పునరావాసం, ఫిట్‌నెస్ మూల్యాంకనాలు లేదా జాతీయ జట్టు శిబిరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శిస్తారు. పాండ్యా నిర్ణయం ఆ పద్ధతికి ఒక ముఖ్యమైన విచలనాన్ని సూచిస్తుంది. ఈ ఆల్‌రౌండర్ అంతర్జాతీయ, ఐపీఎల్ లేదా దేశీయ విధుల్లో లేనప్పుడల్లా అక్కడ శిక్షణ తీసుకోవాలని యోచిస్తున్నాడు. పాండ్యా స్వస్థలం గుజరాత్‌లోని బరోడా అయినప్పటికీ, అతను గత దశాబ్దంలో ఎక్కువ భాగం ముంబైలోనే గడిపాడు. అక్కడ అతను ప్రధానంగా ఘన్సోలిలోని ముంబై ఇండియన్స్ హై-పెర్ఫార్మెన్స్ ఫెసిలిటీలో శిక్షణ పొందాడు. 32 ఏళ్ల అతను ప్రస్తుతం క్వాడ్రిసెప్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. గాయం కారణంగా అతను యూకేలో జరుగుతున్న భారత వైట్-బాల్ పర్యటనకు దూరమయ్యాడు. 6 నెలలుగా తన పునరావాసం, శిక్షణా కార్యక్రమంలో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గణనీయమైన సమయాన్ని గడిపాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




# మారేమ్మకు ఏ సర్టిఫికెట్ జారీ!

మాస్ మహారాజ రవితేజ ఇటీవల 'ఇరుముడి' మూవీతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. డివోషనల్ ప్లస్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కిన ఇరుముడి మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు రవితేజ తమ్ముడి కొడుకు మాధవ్ హీరోగా పరిచయం అవుతూ చేస్తున్న చిత్రం మారెమ్మ. ఈ మూవీ కూడా డివోషనల్ ప్లస్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది. ఇటీవల విడుదలైన ట్రైలర్ చిత్రంపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 10వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహించారు. అలాగే మోక్ష ఆర్ట్స్ పతాకంపై మయూర్ రెడ్డి బండారు నిర్మించారు. మారెమ్మ చిత్రంలో మాధవ్ సరసన హీరోయిన్ గా తమిళ బ్యూటీ దీపా బాలు నటించింది. వీరితో పాటు ఈ మూవీలో వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపాలక్ష్మి, దయానంద్ రెడ్డి వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక మారెమ్మ చిత్రం ఇటీవల సెన్సార్ కార్యక్రమాల్ని పూర్తి చేసుకుంది. ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 15 నిమిషాలు అంటే.. 135 నిమిషాలుగా ఉంది. తక్కువ రన్ టైమ్ కావడంతో సినిమా చాలా గ్రిప్పింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. అనవసరమైన వాటికి పోకుండా స్ట్రెయిట్ గా పాయింట్ చెప్పే ప్రయత్నం చిత్ర యూనిట్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీకి సెన్సార్ బృందం ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అంటే 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఈ సినిమా చూసేందుకు అర్హులని అర్థం.

# భన్సాలీతో కలిసి పనిచేయబోతున్నారా?

బాలీవుడ్ నటి కరీనా కపూర్ మరియు ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత ఒక కొత్త ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయా? ఇటీవల కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇది నిజమైతే, కరీనా మరియు భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత జరిగే మొదటి సహకారం అవుతుంది, ఎందుకంటే వారు 'దేవదాస్' సినిమా సమయంలో ఒక గొడవకు గురయ్యారు. సెప్టెంబర్ 8న కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు పాస్టెల్ బ్లూ సూట్ ధరించి కనిపించింది. ఆమె పాపారాజ్జీకి ఫోటోలకు నిలబడలేదు. సంజయ్ లీలా భన్సాలీ తన తదుపరి చిత్రంలో మహిళా నాయకత్వ పాత్ర కోసం కరీనాను సంప్రదించినట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమె తమిళ నటుడు ధనుష్‌తో కలిసి నటించనుంది, అయితే అన్ని విషయాలు బాగా జరిగితేనే. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు ఆమెకు ముఖ్యమైన పాత్ర ఉండబోతుంది. కరీనా ఈ చిత్రానికి ఆసక్తి చూపించినప్పటికీ, ఆమె ఇంకా సంతకం చేయలేదు. ఆమె తేదీలు, ఫీజులు మరియు ఇతర వివరాల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం ఒక పౌరాణిక సాహస కథగా ఉంటుందని సమాచారం, ఇది అటవీ ప్రాంతంలో జరుగుతుంది. కథ అధికారికంగా వెల్లడించబడలేదు, కానీ ఈ చిత్రంలో ఒక ఏనుగు ముఖ్యమైన పాత్ర పోషించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు, కాగా పి.ఎస్. మిత్రన్ దీనిని దర్శకత్వం వహించనున్నారు. ప్రాజెక్ట్ ప్రస్తుతం రచనలో ఉంది, ప్రీ-ప్రొడక్షన్ ఈ సంవత్సరం చివర్లో ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. షూటింగ్ 2027 జనవరిలో ప్రారంభమవుతుందని సమాచారం. కరీనా ఈ ప్రాజెక్ట్‌కు సంతకం చేస్తే, ఇది ఆమె మరియు భన్సాలీ మధ్య ఉన్న బాలీవుడ్‌లోని అత్యంత చర్చించబడిన వృత్తి గొడవను ముగించగలదు. కరీనా కపూర్ మరియు సంజయ్ లీలా భన్సాలీ మధ్య గొడవ 2000ల ప్రారంభంలో ప్రారంభమైంది, ఆ సమయంలో కరీనా 'దేవదాస్' చిత్రంలో పారో పాత్ర కోసం పరిశీలనలో ఉన్నది. కరీనా ఈ పాత్ర కోసం స్క్రీన్ టెస్ట్ చేసింది మరియు సంతకం చేసిన మొత్తాన్ని కూడా పొందింది. అయితే, ఈ పాత్ర చివరకు ఐశ్వర్య రాయ్ బచ్చన్‌కు వెళ్లింది, ఆమె 2002లో షారుక్ ఖాన్‌తో కలిసి నటించింది. కరీనా ఈ సంఘటనపై ఎంత బాధపడిందో గురించి మాట్లాడింది. ఒక పాత ఫిల్మ్‌ఫేర్ ఇంటర్వ్యూలో, ఆమె భన్సాలీతో పని చేయనని చెప్పింది. "నేను ఎప్పుడూ చేయను. ఆయన నాకు చేసినది తప్పు. ఆయన నాకు 'దేవదాస్' కోసం స్క్రీన్ టెస్ట్ ఇచ్చారు, సంతకం చేసిన మొత్తాన్ని ఇచ్చారు, తరువాత మరొకరిని తీసుకున్నారు. అది తప్పు, ఇది నాకు బాధ కలిగించింది, ఎందుకంటే నేను నా కెరీర్ ప్రారంభంలో ఉన్నాను. అది సరే, ఎందుకంటే ఆయన నన్ను విడిచిపెట్టిన రోజు నేను 'యాదెయిన్'కి సంతకం చేశాను. సంజయ్ నన్ను బాధపెట్టాడు. నేను పని లేకపోయినా, ఆయనతో పని చేయను" అని కరీనా చెప్పింది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434